**Press Clippings appeared on 13.6.2015 ( Haritha Haaram-Program In ECIL Company)**

# ఈసీఐఎల్ పరిశ్రమలో హరితహారం

## కార్మికులు, ఉద్యోగుల భాగస్వామ్యంతో మొక్కల పెంపునకు చర్యలు : ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్



పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటుతున్న డైరక్టర్ నీతిన్‌కుమార్ కోహ్లి తదితరులు

చర్లపల్లి, జూన్ 12 : కార్మికుల భాగస్వామ్యంతో పరిశ్రమల్లో మొక్కలను పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్) సీఎండీ పి.సుధాకర్ అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈసీఐఎల్‌లో హరితహారం కార్యాక్రమాన్ని నిర్వహించి పరిశ్రమ ఆవరణలో సీఎండీతో పాటు డైరెక్టర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్‌లో పనిచేసే ఉద్యోగులు, ఆధికారులు మొక్కలను తమ పరిశ్రమల ఆవరణలో పెంచి పర్యావరణ పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా తమ పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలను విధిగా చేపట్టడంతో పాటు నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారుల భాగస్వామ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నామని అయన అన్నారు. అదేవిధంగా తమ పరిసరాల్లో నీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేలాది చెట్లను తొలగించడంతో వాతవరణంలో పెను మార్పులు సంభవించి మానవ జీవితం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి ఇతరులకు ఆదర్శంగా నిలువాలని ఆయన సూచించారు. పారిశ్రామిక వాడల్లో మొక్కలు విధిగా నాటి కాలుష్యరహిత పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దేందుకు యాజమానులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ డైరెక్టర్స్ నితిన్ కుమార్ కోహ్లి, ఎస్.ఎస్.సుందరమ్, కె.జగనాథ్, కిషోర్ రుంగ్తా, వీఎస్‌బీ.బాబు, సీఈఓ సూర్యప్రకాశ్, పీఆర్వో లక్ష్మీనారాయణ, ఈసీఐఎల్ ఈడీ గోపాలకృష్ణన్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఈసీఐఎల్ పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోస్తున్న పరిశ్రమ సీఎండీ సుధాకర్

**Namaste Telangana**

# మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించండి

## ఈసిఐఎల్ సిఎండి సుధాకర్

కాప్రా : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఈసిఐఎల్‌లో పరిశ్రమ అవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈసిఐఎల్ సిఎండి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు నితిన్‌కుమార్ కోహ్లి, ఎస్ఎస్ సుందరం, కె. జగన్నాథ్, కిషోర్‌రుంగ్తా, విఎస్‌బి.బాబు తదితరులు మొక్కలు నాటారు.



**Mana Telangana**

## న్యూస్ బాక్స్

# ఈసీఐఎల్‌లో హరితహారం



ఈసీఐఎల్ ఆవరణలో మొక్క నాటుతున్న సుధాకర్ తదితరులు

కుషాయిగూడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెట్ (ఈసీఐఎల్)లో మొక్కలు నాటారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ పి.సుధాకర్, సంస్థ డైరక్టర్ నితిన్ కుమార్ కోహ్లి కంపెనీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ సిబ్బంది ఎస్.ఎస్. సుందరం, కె.జగన్నాథ్, కిశోర్‌రుంగ్తా, వి.ఎస్.బి. బాబు, పీఆర్‌ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ రక్షణ

కుషాయిగూడ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అవసరమని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్) కంపెనీ సీఎండీ పి.సుధాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ హరితహారం మహాప్రణాళికలో భాగంగా శుక్రవారం ఈసీఐఎల్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ... భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని ఇవ్వాలంటే... విధిగా మొక్కలను పెంచాలన్నారు. పచ్చదనంతో కళకళలాడినప్పుడే... దేశం ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఇక ఈసీఐఎల్ దశలవారీగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపడుతుందని పేర్కొన్నారు. ఈసీఐఎల్ డైరెక్టర్లు లెఫ్టినెంట్ జనరల్ నితిన్‌కుమార్ కొలి, ఎస్.ఎస్.సుందరం, కె.జగన్నాథ్, కిషోర్‌రుంగ్తా, వి.ఎస్.బి.బాబులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ పీఆర్‌ఓ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్

**Eenadu**

**Sakshi**